# పరిసరాల విజ్ఞానం బోధనా శాస్త్రం

# కరదీపిక అవలోకనం

**కరదీపిక అభ్యసన లక్ష్యాలు:**

- పరిసరాల విజ్ఞానం ఒక పాఠ్యప్రణాళిక
- పరిసరాల విజ్ఞానం లో ఆశించిన పాఠ్యాంశాలు, అభ్యసనఫలితాలు
- పరిసరాల విజ్ఞానం లో అభ్యసనకొరకు వనరులు , వ్యూహాలు
- నీరు అనేఇతివృత్తానికి గల పాఠ్యాంశపరిధి, అవకాశాలు
- రాష్ట్రస్థాయి రిసోర్స్ బృందాలకు పరిసరాల విజ్ఞానం బోధనకు అనుగుణంగా సూచించిన కృత్యాలు
- పరిసరాల విజ్ఞాన బోధన ,అభ్యసన పై శిక్షణార్థుల అభిప్రాయాలు
- పరిసరాల విజ్ఞాన అవగాహన కొరకు చదవాల్సిన పుస్తకాలు.

# కరదీపిక అభ్యసన లక్ష్యాలు

- ప్రాథమిక స్థాయిలో  పరిసరాల విజ్ఞానం ఒక సమ్మిళిత పాఠ్యప్రణాళిక రంగముగా ప్రశంసించడం
- పాఠ్యప్రణాళికతో పొందుపరచబడిన భావనలు , సంఘటనలు పరిసరాల విజ్ఞానం లక్ష్యాలతో సంబంధం
- పాఠ్యపుస్తకంలో భావనలు , సంఘటనలను తరగతి గదిలో విద్యార్థులకు చేరవేయుటకు కావలసిన వివిధ పద్ధతుల పట్ల స్పృహ కలిగి వుండడం
- పిల్లల ప్రత్యేక అభ్యసన అనుభవాలు భావనలతో కూడిన ప్రణాళిక రూపొందించడం
- అభ్యాసకులందరికి అర్థవంతమైన అభ్యసన అవకాశాలు కల్పించడం.పరిసరాల విజ్ఞానం అభ్యసన ఫలితాల సాధన మరియు ప్రగతిని అర్థవంతమైన పద్ధతులతో మదింపు చేయడం .

# పాఠ్య ప్రణాళికా రంగంగా పరిసరాల విజ్ఞానం

- 3 వ -5 వ తరగతి వరకు ఒక విషయంగా బోధన
- సామాన్య , సాంఘీక మరియు పర్యావరణ విద్యలో గల అంశాలు , భావనల మధ్య (సమ్మిళితం గావిస్తూ ) సంబంధాన్ని అర్థం చేసుకొని అభివృద్ధి చెందడం
- ఇతివృత్తాలు: కుటుంబం మరియు స్నేహితులు , ఆహారం , నివాసం , నీరు , ప్రయాణం , మనం వాడే పనిముట్లు అనే 6 ఇతివృత్తాల ద్వారా అభ్యసనం
- పిల్లల పరిసరాల నుండి బాహ్య పరిసరాల లోకి తీసుకెళ్లేలా బోధనాభ్యసన ప్రక్రియలు కొనసాగించడం .

# పరిసరాల విజ్ఞానంలో ఆశించే పాఠ్యప్రణాళికలు

పిల్లలు అందరు

- దైనందిన జీవితంలో ని వివిధ అంశాల ద్వారా పొందిన అనుభవాల నుండి పరిసరాల పట్ల అవగాహన పెంపోందించుకోవడం .
- సమీప పరిసరాల పట్ల సహజమైన ఉత్సుకతను , సృజనాత్మకతను పెంపోందించుకోవడం
- సమీప పరిసరాలతో ప్రతిచర్యల ద్వారా వివిధ ప్రక్రియలు /నైపుణ్యాలు అభివృద్ధిపరచుకోవడం
- సమీప పరిసరాలలోని సహజ ,భౌతిక మరియు మానవ వనరుల పట్ల సున్నితత్వాన్ని పెంపోందించుకోవడం
- సమానత్వం , న్యాయం , వ్యక్తి గౌరవం , హక్కులను గౌరవించుట , సంబంధిత సమస్యలు గుర్తించి ప్రశ్నించగలగడం..

# పరిసరాల విజ్ఞానం బోధనాభ్యసనా ప్రక్రియలు

- పిల్లల అవసరాలకు అనుగుణంగా అభ్యసన వ్యూహాలు
- పిల్లల వ్యక్తిగత అనుభవాలను పాఠశాల జ్ఞానంతో అనుసంధానం చేయడంలో చురుకుగా పాల్గొనేటట్లు చేయడం
- పిల్లలు స్వయంగా జ్ఞాన నిర్మాణం కావించుకొనుట ---- మరియు తద్వారా పిల్లలు వారి ఆలోచనల ఆధారంగా నూతన జ్ఞానాన్ని నిర్మించుకోవడం లో సహకరించడం.
- సామాజిక సంస్థలపై అవగాహనాతో స్పందించడం

(లింగ వివక్షత , ప్రత్యేక అవసరాలు గల వారు  మొదలగునవి)

- భాషా నైపుణ్యాల ను పెంపపొందించుకోవడం
- సమ్మిళిత తరగతికి అవసరమైన వనరులు , పాఠశాల వాతావరణం , బోధనాభ్యసన పద్ధతులు కల్పించడం

## (A) బోధన్యాభ్యసన ప్రక్రియలు-అభ్యసన ఫలితాలు-3వతరగతి పరిసరాలవిజ్ఞానం
## (Teaching Learning Process-Learning Outcomes - 3rd Class EVS)

| క్రమ సంఖ్య | పాఠం పేరు/ కీలక భావనలు | బోధనాభ్యసన ప్రక్రియలు | బోధనా వనరులు మరియు TLM | అభ్యసన ఫలితాలు |
|---|---|---|---|---|
| 1 | కుటుంబం<br>• వంశవృక్షం<br>• కుటుంబ చరిత్ర<br>• తల్లిదండ్రులు, తాతలు, అవ్వలు మరియు ఇతర కుటుంబ సభ్యులతో పోలికలు<br>• కుటుంబాలు - రకాలు<br>• ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, వృద్ధులు వారిపట్ల సేవాభావం | • కుటుంబ చిత్రాన్ని పరిశీలించడం.<br>• ఉమ్మడి కుటుంబాన్ని సందర్శించి వారి జీవన విధానాన్ని పరిశీలించడం.<br>• కుటుంబ సభ్యుల పోలికల పట్టిక నింపడం.<br>• కుటుంబ చరిత్ర గురించి ప్రశ్నించడం.<br>• కుటుంబాలలో వృద్ధుల, ప్రత్యేక అవసరాలుగల వారి సంఖ్య సేకరించడం.<br>• తరగతి గదిలో కుటుంబం, కుటుంబ సభ్యులు అనే అంశంపై చర్చ.<br>• బొమ్మలు గీయడం. | • పిల్లల అనుభవాలు<br>• కుటుంబ సభ్యులు<br>• స్థానిక విషయాలు<br>• కుటుంబ ఫోటోలు<br>• ప్రత్యేక అవసరాలుగల పిల్లల పఠన సామగ్రి. | • కుటుంబం అంటే ఏమిటో వివరిస్తారు. (AS1)<br>• చిన్న, పెద్ద కుటుంబాల మధ్య భేదాలను తెలుపుతారు. (AS1)<br>• ఉమ్మడి కుటుంబాల ఆవశ్యతను ఊహించగలుగుతారు. (AS2)<br>• కుటుంబాలను వర్గీకరించగల్గుతారు. (AS1)<br>• కుటుంబ సభ్యులతో గల సంబంధాలను గుర్తించగలుగుతారు. (AS1)<br>• కుటుంబ సభ్యులందరితో మంచి సంబంధాలను నెలకొల్పుతారు. (AS6)<br>• వృద్ధులు ప్రత్యేక అవసరాలుగల వారిని గౌరవిస్తారు. తగిన సహాయ సహకారాలందిస్తారు. (AS6) |
| 2 | (పని, ఆట) ఎవరేం పనిచేస్తారు?<br>• వివిధ రకాల పనులు<br>• ఇంట్లో, ఇంటి బయట పనులు<br>• సహకారం<br>• వృత్తులు<br>• పనిచేసే పిల్లలు<br>• ఆదాయం | • వివిధ వృత్తులు వారిని సందర్శించి చేసే పనులను పరిశీలించడం.<br>• కుటుంబ సభ్యులు ఇంటిబయట ఇంటిలో చేసె పనులను పరిశీలించడం, ప్రశ్నించటం ద్వారా సమాచారంను సేకరించడం. | • పనిచేసే పిల్లల పనిని తెలిపే చార్టు<br>• పనిచేసే పిల్లల అనుభవాలు. | • వివిధ రకాల పనులను వివరిస్తారు. (AS1)<br>• ఇంట్లో, బయట చేసే పనులకు తేడాను గుర్తిస్తారు. (AS1)<br>• చేసే పనిని అభినందిచగలుగుతారు.(AS6)<br>• వివిధ వృత్తుల గురించి తెల్సుకొని వారిని గౌరవిస్తారు.(AS6)<br>• కుటుంబ సభ్యులు కలిసి చేసే పనులకు ఉదాహరణలిస్తారు.(AS6)<br>• పెద్దలు బయటచేసే పనులకు వచ్చే ఆదాయం గురించి వివరిస్తారు. (AS1) |

# ప్రతిస్పందిద్దాం

- పరిసరాల విజ్ఞానం లో పిల్లల అభ్యసన కై నేను అమలుజరిపే బోధనాపద్ధతులు ఏవి ?
- నేను ఏయే వనరులు వాడాలి ?
- అభ్యసనను ఎలా మదింపు చేయగలను ?
- తరగతి గదిలో సమ్మిళిత విద్యకై నేను ఎలాంటి వ్యూహాలు అవలంబించగలను ?

# పరిసరాల విజ్ఞానం బోధనాభ్యసనకై వనరులు , వ్యూహాలు

- పాఠ్యపుస్తకాలు
- అనుబంధ పుస్తకాలు
- ఆడియో , వీడియో,చిత్రాలు , అంతర్జాల వనరులు , ప్రతిచర్యాసాధనాలు
- ప్రసార మాధ్యమాలు
- పర్యావరణం

- ప్రాజెక్టులు
- చర్చలు
- ప్రయోగాలు
- అన్వేషణలు
- సర్వేలు
- ఇంటర్వ్యూలు ,పరస్పర చర్యలు
- కథలు
- నాటకీకరణ,
- క్షేత్రపర్యటనలు
- డ్రాయింగ్ ,క్రాఫ్ట్ పనులు
- క్విజ్

# కొన్ని ఆలోచనలు

ప్రాజెక్టులు:

- మీ తాత , తల్లిదండ్రుల కాలంలో నీటి లభ్యత గురించి తెలుసుకొని వాటిని ప్రస్తుత పరిస్థితితో  పోల్చడం
- మీ ఇల్లు , పాఠశాలకు దగ్గరలో ఏదైనా సరస్సు , బావి లేదా మెట్లబావి వున్నట్లైతే దానిని సందర్శించి దాని గురించి మరింత సమాచారాన్ని తెలుసుకోండి

చర్చ:

- కొంతమందికి నీరు బాగా తక్కువగా మరికొంత మందికి పుష్కలంగా వుంటుంది ఎందుకని?
- నీకు రెండు రోజుల పాటు నీరు లభ్యం కాకపోతే ఏమవుతుంది?

# కొన్ని ఆలోచనలు

ప్రయోగాలు

- నీటిలో ఏవి తేలుతాయి / మునుగుతాయి,
- ఏవి కరుగుతాయి / ఏవి కరుగవు

సర్వే లు ఇంటర్వ్యూలు

- నీటి వృధా కు సంబంధించి పాఠశాల /పరిసరాలలో సర్వే
- రైతు,సుతారి , తోటమాలి , డ్రైవరు లతో ఇంటర్వ్యూ

నాటకీకరణ :

- కుటుంబంలో తల్లిదండ్రులు నిర్వహించే పనులు
- ఇంటి వద్ద వుండే బాలిక

కృత్యం:

- నీటికి సంబంధించిన ఒక జానపద గేయం పాడుదామా?
- ఈ పాట ఎక్కడ నేర్చుకున్నావు?
- ప్రజలు ఈ పాటను పాడిన సందర్భం ఏమిటి?
- నీటికి సంబంధించిన నృత్యాలు ఏమైనా వున్నాయా? అవి ఏవి?

# కృత్యం

- మీ ప్రాంతంలో నీరు ముఖ్య పాత్ర పోషించినట్లుగా జరుగు పండుగలేవి?
- ఆ పండుగలు జరుపడానికి నీరు ఎలా సహాయకారిగా వున్నది?
- పడుగలే కాకుండా ఏ ఇతర సందర్భాలలో , సాంస్కృతిక విధానాలలో నీరు ప్రముఖ పాత్ర వహిస్తుంది?

# కృత్యం

- విగ్రహాలను లేదా పూలను నీటిలో నిమజ్జనం చేయడం మీరు ఎప్పుడైనా చూశారా ?
- ప్రజలు వీటికి తినుభండారాలు ఇస్తారా?
- ప్రజలు నీటికి  ఏదైనా ఇవ్వడం గాని , వేయడం గాని చేస్తారా?
-  ప్రజలు నీటిలో పవిత్ర స్నానాలు చేస్తారా ?
-

# ఇలాంటి సన్నివేశం మీరు ఎప్పుడైనా చూశారా ?



# ఈ సన్నివేశం గురించి చర్చించండి



# నీటి కొరత

- నిర్వహణ పద్ధతి:

  -- చిత్రాన్ని చదివించడం , ప్రశ్నలు అడగడం ,చర్చించడం

  -- ఈ చిత్రం లో మీరేమీ పరిశీలించారు ?

  -- నీటి ఇబ్బంది ఎప్పుడు కలుగుతుంది ?

  -- నీటి కొరత వల్ల ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు ఏవి ?

  -- మీ ఇంటిలో ఎప్పుడైనా నీటి కొరత ఎదుర్కొన్నారా ? అప్పుడు నీవు ఏమి చేశావు ?

- కారణాలు చెప్పడం , వివరించడం కన్నా ఉపాధ్యాయుడు పై విధంగా ప్రశ్నలు అడగడం వల్ల విద్యార్థులు అందరూ చర్చలో పాల్గొనగలిగి తద్వారా ప్రతిచర్యలు మరియు ప్రతిస్పందనలు పంచుకోవడం ద్వారా అభ్యసిస్తారు .

# మదింపు

- విద్యార్థులు భావనలను దృష్టిలో ఉంచుకొని ప్రతిస్పందనలను విశ్లేషించగలగడం
- ఏదైనా ముఖ్య ప్రతిస్పందన పిల్లల నుండి గమనించినట్లయితే వాటిని ఉపాధ్యాయుడు నమోదు చేయాలి.తరువాత ఉపాధ్యాయుడు వాటిని వినియోగించాలి .
- చెక్ లిస్టులను ఉపయోగించి ఉపాధ్యాయుడు పిల్లల పరిశీలనలు , ఇతర పిల్లల ఆలోచనలను ఎలా గౌరవిస్తున్నారో నమోదు చేయాలి.

# ఆలోచించండి...

- ఒకవేళ మీ కుటుంబం రోజుకు రెండు బకెట్ల నీటిని మాత్రమే పొందితే నీవు ఏయే పనులకు ఉపయోగిస్తావో వరుస క్రమం లో రాయండి.

# కృత్యం

- పాఠశాల లేదా ఇంటిలో నీటిని నిల్వ చేయడం /తిరిగి వాడడం /తిరిగి పొందడం , చేయడానికి  వివిధ మార్గాలు సూచించడం

- పోస్టర్ /పాట / నాటిక/బొమ్మలు గీయడం/ నినాదాలు మొదలగు వాటి రూపంలో మీ యొక్క సూచనలను ప్రదర్శించవచ్చు.

# నీటి వృధాకు గల మూలాలను తెలుసుకోవడంలో సర్వే మరియు ఇంటర్వ్యూ కై మదింపు రూబ్రిక్స్

| ప్రమాణం | స్థాయి 1 | స్థాయి 2 | స్థాయి 3 |
|---|---|---|---|
| ప్రశ్నలు రూపొందించడము | జట్టు కోసం ఉపాధ్యాయుడు అన్నీ ప్రశ్నలు  రూపొందించాడు | తోటి వారు మరియు టీచర్ సహకారంతో ప్రశ్నలు రూపొందించారు | ప్రశ్నలన్నింటిని పూర్తిగా తోటి వారి సహకారం తో రూపొందించారు |
| ప్రతిస్పందనలు సేకరించడం | పరిశోధించడానికిఎలాంటిఅవకాశం లేని ప్రశ్నలురూపొందించారు | అక్కడక్కడ కొన్నిసార్లు పరోశోధించడానికివీలైన ప్రశ్నలు అడిగారు | మరింత లోతుగా పరిశోధించుటకు వీలైన ప్రశ్నలు  అడిగారు |
| నివేదిక తయారు చేయడం | ఎలాంటి సూచనలు ఇవ్వకుండా సమాచారాన్ని కొంత అర్ధవంతంగా తయారు చేశారు | సమాచారాన్ని క్రమపద్ధతిలో నమోదుచేసి రాత పూర్వకంగా నివేదిక సమర్పించారు | చర్చించే సమయంలో కొత్త ప్రశ్నలు జోడించారు |
| ముగింపును రాబట్టడం | ప్రతిస్పందనలు క్రమబద్ధంగా లేవు ,మౌఖికంగా కొంత సమాచారాన్ని పంచుకున్నారు | సముచిత అర్ధాన్ని తీసుకురాగలిగినారు .అవసరమైన చోట కొన్ని సూచనలు ఇచ్చారు. | సమాచారం క్రమబద్ధంగా నమోదు చేసి మౌఖికంగా మరియు రాత పూర్వకంగా ఇచ్చారు |
| సహకారం | కొంతమంది సభ్యులు శ్రద్ధగా పాల్గొన్నారు.మరి కొంతమంది ఏ మాత్రం నిమగ్నం కాలేదు | కొంతమంది శ్రద్ధగా పాల్గొన్నారు,ఇంకొంత మంది ఇతరులకు చెప్పగలిగారు | అందరూ సభ్యులు పని లో సమానంగా తమ సహకారాన్ని అందించారు. |

- ఈ రోజు మనం నిర్వహించిన కృత్యాల ద్వారా సాధించిన అభ్యసన ఫలితాలను రాయండి

# ధన్యవాదములు